## పాఠం 9

# వెనుదీయబడిన దేవుని ప్రేమ

## (హోషేయ 9)

హోషేయ 1లో ప్రారంభమైన "ప్రేమ కథ" 9వ అధ్యాయంలో విషాందాంతమునకు చేరుకుంటుంది. హోషేయ ఒక వేశ్యను వివాహం చేసుకోమని చెప్పడం ద్వారా విశ్వాసహీనులైన తన ప్రజల యెడల ప్రేమను తెలియజేసిన దేవుడు "వారినికను ప్రేమింపను" అని 9:15లో చెప్తున్నాడు. ఈ వచనంలో దేవుని ప్రేమ ఒక భావం వలె చెప్పబడలేదు గాని, తీసుకోబోయే చర్యగా చెప్పబడింది. దేవుడికమీదట వారి యెడల తన ప్రేమను వ్యక్తపరచలేని స్థాయిలో ఇశ్రాయేలు దుష్టక్రియలు చేసింది. అప్పుడు ఇక "వారిని దేవుడు ప్రేమింపడు"; వారిని ఆయన విడిచి పెట్టగా వారు చెరలోనికి వెళ్ళనైయున్నారు.

ఇశ్రాయేలు యొక్క పాపమును గురించి మరియు వారు ప్రతిఫలంగా పొందుకున్న శిక్ష గురించి ఈ అధ్యాయంలో వివరించి చెప్తున్నాడు. అధ్యాయం మొదటి భాగంలో ఇశ్రాయేలు చెరలోకి వెళ్ళనున్న ప్రతిఫలం గురించి చెప్తున్నాడు. రెండో భాగంలో, వారి పాపమునకు ప్రతిగా వారు పొందే శిక్ష గురించి వివరిస్తున్నాడు.

### రాబోవు చెర గురించిన వివరణ (9:1-9)

#### "సంతోషింపవద్దు"

> 1ఇశ్రాయేలు, అన్యజనులు సంతోషించునట్లు నీవు సంబరపడి సంతోషింపవద్దు; నీవు నీ దేవుని విసర్జించి వ్యభిచరించితివి, నీ కళ్లములన్నిటిమీదనున్న ధాన్యమును బట్టి నీవు పడుపుకూలిని ఆశించితివి.

ఇశ్రాయేలు ఏ విషయంలోనైతే గర్వపడిందో ఆ సమృద్ధి విషయంలో సంబరపడి సంతోషించేందుకు శోధింపబడింది. అయితే వారి చుట్టు పట్లనున్న "అన్యజనల" అన్యాచారములు, అనైతిక పనులు చేయడంతో "సంతోషించునట్లు" సంతోషించవద్దని హోషేయ హెచ్చరిస్తున్నాడు. ఇశ్రాయేలు యొక్క పాపం ప్రత్యేకించి అనైతిక వ్యభిచారమును బట్టి ఇశ్రాయేలు సంతోషించవద్దని హోషేయ హెచ్చరిస్తున్నాడు. ఇశ్రాయేలు సంతోషింప వీలు లేదు. వేశ్యవలె దేశము "కళ్లములన్నిటి మీదను"[1] – మరోమాటలో చెప్పాలంటే ప్రతి స్థలము నందు వ్యభిచరించింది. ఇశ్రాయేలు ప్రజలు విగ్రహారాధనలో మునిగిపోయారు.

అయితే, వచనంలోని వివరాలు సంభ్రమ, ఉత్సవ సంతోషాలు, బల్యర్పణలను గురించిన వివరణను అందిస్తున్నాయి. కాబట్టి ఈ "సంతోషం" అనేది ఉత్సవ సంబంధ ఆచారాలు గురించినదై కావచ్చు. అదే అయితే, అటువంటి కార్యాలు ఏమీ సాధించలేవని దేవుడు చెప్తున్నాడు.

## "మీరు దేవున్ని ఆరాధించలేరు"

> [2]కళ్లములుగాని గానుగలు గాని వారికి ఆహారము నియ్యవు; క్రొత్త ద్రాక్షారసము లేకపోవును. [3]ఎఫ్రాయిమీయులు ఐగుప్తునకు మరలుదురు, అష్షూరు దేశములో వారు అపవిత్రమైన వాటిని తిందురు, యెహోవా దేశములో వారు నివసింపకూడదు. [4]యెహోవాకు ద్రాక్షారస పానార్పణమును వారర్పింపరు; వారర్పించు బలులయందు ఆయన కిష్టము లేదు, వారు ఆహారమగా పుచ్చుకొనునది ప్రలాపము చేయువారి ఆహారమువలెనగును, దాని భుజించు వారందరు అపవిత్రులగుదురు; తమ ఆహారము తమకే సరిపడును గాని అది యెహోవా మందిరములోకిరాదు. [5]నియామక దినములలోను యెహోవా పండుగ దినములలోను మీరేమి చేతురు?

ఇశ్రాయేలు చేసిన ఆత్మీయ వ్యభిచారం పంటనష్టమునకు తద్వారా ఆహారం, ద్రాక్షారసం లేకపోవుటకు దారి తీయునని 9:3 చెప్తుంది. చివరకు ప్రజలందరూ చెరపట్టబడతారు. ఈ చెర మొదటిగా "ఐగుప్తునకు మరలుట" అను మాట ద్వారా చెప్పబడింది అనగా ఇది ఇశ్రాయేలు పూర్వం ఐగుప్తులో బానిసగా నుండుటను జ్ఞప్తికి తెస్తుంది. తరువాత "అష్షూరు దేశములో" అని స్పష్టంగా చెప్పబడింది. అక్కడ ప్రజలు ఐదు రకాల బాధలను అనుభవించుచున్నారు:

(1) "వారు అక్కడ అపవిత్రమైన వాటిని తిందురు" (9:3) ఎందుకంటే మోషే ధర్మశాస్త్రానుసారమైన పవిత్ర భోజనం వారికి అక్కడ దొరకదు.

(2) "యెహోవాకు ద్రాక్షారస పానార్పణముగా" పోయదగిన ద్రాక్షారసం వారికి దొరకదు (9:4).

(3) చెరలోనుండగా వారు అర్పించు ఏ అర్పణను కూడా "దేవుడు ఇష్టపడడు"[2] (9:4).

(4) వారి ఆహారము (బహుశా వారర్పించిన బలులలోనుండి వారు తినే ఆహారం),[3] "ప్రలాపము చేయువారి ఆహారమువలె" అవుతంది (9:4). ప్రలాపము చేయువారి ఆహారం అంటే ఏమిటి? "ఇది ఒకరి మరణ సమయంలో తిను ఆహారం వంటిది లేదా మరణమును గూర్చిన ప్రలాపము చేయువారితో ఏకీభవించడం కావచ్చు. చూడండి యిర్మీయా 16:7; ద్వితీయోపదేశకాండము 24:16)."[4] మరో అర్థం ఏమిటంచే మరణించిన వాని ఇంటిలో దొరికిన ఆహారం అది కావచ్చు. అది మృతుల స్పర్శ తగిలి అపవిత్రం అయినందున దాన్ని తీసుకున్న వ్యక్తి కొంతకాలం పాటు అపవిత్రముగా నుంటాడు.[5] కాబట్టి చెరలోనున్నప్పుడు ఇశ్రాయేలు అర్పణల సమయంలో తీసుకునే ఆహారం ద్వారా దేశమంతయు అపవిత్రం కానున్నది. అలాగే అది ప్రజలందరినీ అపవిత్రం చేయనుంది.[6] ఆ "ఆహారం" చేయగలిగింది ఒక్కటే, అది "వారికే సరిపోతుంది." వారి అపవిత్రతను బట్టి, ఆ అపవిత్ర ఆహారాన్ని తీసుకున్నందుకు వారు "దేవుని మందిరములో ప్రవేశింపలేరు." ఈ మాట వారు చెరగానున్న దేశం నుండి "దేవుని దేశముగా"[7] పిలువబడిన దేశములో ప్రవేశింపలేరని తెలియజేస్తుంది.

(5) మోషే ధర్మశాస్త్రం ఏ పండుగలను జరుపుకోవాలని కోరిందో వాటిని వారు చెరలోనుండగా జరుపుకోలేరు. "మీరేమి చేతురు?" (9:5), అన్న ప్రశ్న వారి పండుగలు, నియామక దినములను గురించినది కాగా, దీనికి జవాబు ఇలా వస్తుంది – "మేము చెరలో ఉన్నాము కాబట్టి దేవున్ని సంతోషపరిచే పండుగలను మేము చేసుకోలేము."

### “మీ జనము మరియు దేశము బాధింపబడుదురు”

> [6]లయము సంభవించినందున జనులు వెళ్ళిపోయి యున్నారు; ఐగుప్తు దేశము వారికి కూడు స్థలముగా ఉండును; నొపు పట్టణము వారికి శ్మశాన భూమిగా ఉండును; వెండిమయమైన వారి ప్రియవస్తువులను దురదగొండ్లు ఆవరించును; ముండ్లకంప వారి నివాస స్థలములో పెరుగును.

చెరలోనున్న ఇశ్రాయేలు యొక్క దుస్థితి గురించి వివరించిన తరువాత, ఇంతకు ముందు చెప్పిన విషయాన్నే (9:3): అనగా ఇశ్రాయేలు చెరలోకి వెళ్తుందన్న విషయాన్నే ప్రవక్త మరలా చెప్తున్నాడు. ఇశ్రాయేలు చెరలోకి వెళ్ళడంతో పాటు వారి “వెండి వస్తువులు” (సమృద్ధి నాశనం) నాశనమవుతాయి. వారు నివసిస్తున్న ప్రాంతమంతయూ (“దేవుని దేశం”; 9:3). నాశనమవుతుంది – సమృద్ధియైన దేశమును “దురదగొండ్లు” మరియు “ముండ్లకంప” ఆవరిస్తుంది (9:6). ఇశ్రాయేలును చెరలోకి తీసుకువెళ్ళే దేశమును అలంకారముగా చెప్పేందుకు “ఐగుప్తు” మరియు “నొపు పట్టణము” (ఐగప్తులోని ప్రధాన పట్టణం) చెప్పబడింది.

### “అంతము రానున్నది”

> [7]శిక్షా దినములు వచ్చేయున్నవి; ప్రతికార దినములు వచ్చేయున్నవి; తాము చేసిన విస్తారమైన దోషమును తాము చూపిన విశేషమైన పగను ఎరిగిన వారై తమ ప్రవక్తలు అవివేకులనియు, దురాత్మ ననుసరించిన వారు వెఱ్ఱివారనియు ఇశ్రాయేలువారు తెలిసికొందరు.

హోషేయ మరోసారి భవిష్యత్తు ప్రస్తుతం జరుగుచున్నట్లు చెప్తున్నాడు. “శిక్షా దినములు వచ్చేయున్నవి” అని చెప్పటం ద్వారా అవి సమీపంగా ఉన్నాయని చెప్తున్నాడు. అతడు ముందే చెప్పిన నాశనం వారి మీదకు రానున్నదని తన ప్రజలను హెచ్చరించడం హోషేయ ముందున్న లక్ష్యం. ఇశ్రాయేలు గుర్తుంచుకొనదగిన నిజం ఇదేనని అతడు చెప్తున్నాడు.

“తమ ప్రవక్తలు అవివేకలనియు, ఇశ్రాయేలు వారు తెలిసికొందురు” అన్న మాట దేవుడు పంపించిన హోషేయ, ఇతర ప్రవక్తలను గురించి ప్రజలు ప్రతిస్పందించిన తీరు.[8] కొన్ని తర్జుమాలు ఈ మాటలు కొటేషన్ మార్కులలో చూపిస్తున్నాయి:

> “తమ ప్రవక్తలు అవివేకులు అనియు, దురాత్మ ననుసరించిన వారు వెర్రివారు అని ఇశ్రాయేలు కేకలు వేయును” (NRSV).
>
> “ప్రవక్తలు అవివేకులు, దేవుని సందేశకులు పిచ్చివారనియు” అని వారు చెప్పుదురు (CEV).

“తాము చేసిన విస్తారమైన దోషమును తాము చూపిన విశేషమైన పగను ఎరిగినవారై తమ ప్రవక్తలు అవివేకులనియు దైవావేశితులు వెఱ్ఱివారనియు వారందురు” అని NIV చెప్తుంది.

మరో ఆలోచన ఏమిటంటే, ఈ వచనం ఉత్తర రాజ్యం మంచిదని ప్రవచించిన అబద్ధ బోధకులు సూచిస్తుంది.[9] ఇశ్రాయేలునకు ఎంతో ఘనమైన భవిష్యత్తు ఉందని వారు చెప్పిన ప్రవచనాలు అవివేకముగా ఉన్నాయి ఎందుకంటే, దేశం యొక్క “దోషములు” దేవుని పట్ల వారి “పగ” ఎంత అధికముగా ఉన్నాయంటే, అవి దానికి నాశనకరం భవిష్యత్తునే

అందించనున్నాయి. ఇశ్రాయేలు నాశనమయినప్పుడు అబద్ధ ప్రవక్తల అవివేకం బయట పడుతుంది.

### "నీవు శిక్షించబడతావు"

> [8]ఎఫ్రాయిము నా దేవుని యొద్దనుండి వచ్చు దర్శనములు కనిపెట్టును; ప్రవక్తలు తమ చర్యయంతటిలోను వేటకాని వల వంటి వారై యున్నారు; వారు దేవుని మందిరములో శత్రువులుగా ఉన్నారు. [9]గిబియాలో చెడుకార్యములు జరిగిననాడు జనులు దుర్మార్గులైనట్లు వారు బహు దుర్మార్గులైరి; యెహోవా వారి దోషమును జ్ఞాపకము చేసికొనుచున్నాడు, వారి పాపములకై ఆయన వారికి శిక్ష విధించును.

ఏ విధంగా ఎఫ్రాయిము "కనిపెట్టువాడు" లేదా "ప్రవక్త" అయ్యాడు (9:8)?[10] బహుశా ఎఫ్రాయిము, లేదా ఇశ్రాయేలు, మొదటి స్థితిలోనున్నప్పుడు తన నిజమైన ప్రవక్తలు విశ్వాసముగా దేవుని వాక్యాన్ని ప్రకటించిన విషయాన్ని గురించి హోషేయ చెప్తున్నాడు. కాని ఇప్పుడు అదే దేశం అటువంటి ఉన్నత స్థితి నుండి పడిపోయింది.[11] మరో సాధ్యత ఏమంటే, ప్రజలు తమను తాము దేవునితో సమానులుగా ఎంచుకుని దేవుని తరుపున (ఆయన సెలవు లేకుండా) గర్వంగా మాటలాడుతున్నారని హోషేయ చెప్తున్నాడు.[12]

ప్రవక్తగా ఇశ్రాయేలు యొక్క పాత్ర హోషేయ యొక్క కాలంలో ఎద్దైనా, "తమ చర్యయంతటిలోనూ వేటకాని వల వంటివారై యున్నారు" (9:8) అలాగే "వారు దేవుని మందిరములో శత్రువులుగా ఉన్నారు" (9:8). ఇశ్రాయేలు తన "చర్యల" ద్వారా దోషములోని బాధితులకు "వల" వేస్తుంది అలాగే ప్రజలు దేవున్ని సరిగా ఆరాధింపక ఆయన మందిరములో "శత్రువులై"యున్నారు.

"గిబియాలో చెడు కార్యములు జరిగిన నాడు జనులు దుర్మార్గులైనట్లు వారు బహు దుర్మార్గులైరి" (9:9) అని చెప్పడం ద్వారా దేశం యొక్క పాపపు స్థితిని హోషేయ వివరిస్తున్నాడు. ఇది న్యాయాధిపతులు 19–21లో నున్న కథను గురించినది. ఇక్కడ ఒక బాటసారి తన భార్యతో రాగా, అక్కడి వారు అతని భార్యను చెరిపి చంపివేయగా అది ఒక యుద్ధమునకు దారి తీసిన ఘటన కనబడుతుంది. ఇశ్రాయేలు కూడా గిబియా వారి వలె; దుర్మార్గులై యున్నారని దేవుడు "వారి దోషమను జ్ఞాపకం చేసుకుని" మరియు "వారిని శిక్షింపనున్నాడని" హోషేయ చెప్తున్నాడు (9:9).

### వారి దోషమునకు శిక్ష సరైనదే (9:10–17)

తరువాతదిగా ఇశ్రాయేలు యొక్క అప్పుడు–ఇప్పుడు చిత్రాన్ని హోషేయ అందిస్తున్నాడు:

> [10]అరణ్యములో ద్రాక్ష పండ్లు దొరికినట్లు ఇశ్రాయేలు వారు నాకు దొరికిరి; చిగురుపెట్టు కాలమందు అంజూరపు చెట్టుమీద తొలిఫలము దొరికినట్లు మీ పితరులు నాకు దొరికిరి. అయితే వారు బయల్పెయోరు నొద్దకు వచ్చి ఆ లజ్జాకరమైన దేవతకు తమ్మును తాము అప్పగించుకొనిరి; తాము మోహించిన దానివలెనే వారు హేయులైరి.

ఇశ్రాయేలును ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించేటప్పుడు మొదటి సారిగా ఆయన

“వారిని చూచినప్పుడు” వారు “అరణ్యములో ద్రాక్షపండ్ల వలె కనబడ్డారు” (9:10ఏ) - ఇది ఆశ్చర్యకరమే అయినా మైలైన అన్వేషణ. అప్పుడు వారు “చిగురుపెట్టు కాలమున ఎంతో రుచిగా, మధురంగా ఉండే అంజూరపు చెట్టుమీద తొలిఫలము వలె ఉన్నారు” (9:10బి) అటువంటి మధుర, అమాయకత్వపు స్థితి నుండి ఇశ్రాయేలు “బయల్పెయోరు” మోహించే పాపపు దుస్థితికి చేరుకుంది (9:10సి). అరణ్యములో నుండగా ఇశ్రాయేలు ప్రజలు “మోయాబు కుమార్తెలతో వ్యభిచరించి,” వారి దేవతలకు మ్రొక్కి “తమను తాము బయల్పెయోరుతో కలుపుకున్నారు” (సంఖ్యాకాండము 25:1-3). అన్యదేవత ఆరాధనకు,[13] “తమను తాము అప్పగించుకున్నందుకు,” వారు వారి దేవతల వలెనే లజ్జాకరముగా నున్నారు (9:10డి). ప్రజలు ఎవరినయితే ఆరాధిస్తారో, వారు ఆ దేవత లక్షణములకు మారుతారన్న సత్యమును ఇది చూపిస్తుంది. ఈ పాపమునకు ముందు వారు అమాయకంగా, సంతోషంగా నున్నారు, తరువాత వారు లజ్జాకరముగా, అవమానకరముగా మారారు.

**పిల్లలకు సంబంధించిన విషాద విషయాలు (9:11-16)**

> [11]ఎఫ్రాయిము యొక్క కీర్తి పక్షివలె ఎగిరిపోవును; జననమైనను, గర్భముతో ఉండుట యైనను, గర్భము ధరించుటయైనను వారికుండదు. [12]వారు తమ పిల్లలను పెంచినను వారికి ఎవరును లేకుండ అందమైన స్థలములో వారిని పుత్రహీనులుగా చేసెదను; నేను వారిని విడిచిపెట్టగా వారికి శ్రమ కలుగును.

ఎఫ్రాయిము యొక్క లజ్జాకరమైన పాపం వలన దేశం యొక్క “కీర్తి” అంతయూ పోనున్నది. ఇక్కడ కీర్తి అనేది “పిల్లలను,” సంతానమును చూపిస్తుంది. ఇశ్రాయేలునకు సంతానం కలుగకపోవడం లేదా వారు పుట్టిన మీదట హతం చేయబడడం అన్నది 9:11-16 యొక్క ముఖ్యాంశముగా కనబడుతుంది. పురాతన కాలంలో ఒక స్త్రీ లేదా దేశం ఎక్కువమంది పిల్లలను కనడం అనేది దేవుని యొక్క ప్రత్యేక ఆశీర్వాదముగా కనబడుతుంది. (చూడండి అబ్రాహాము యొక్క వాగ్దానం, ఆదికాండము 13:16; 15:5; 22:17.) ఇందుకు విరుద్ధంగా ఒక స్త్రీ లేదా దేశమునకు ఇయ్యబడిన దేవుని శాపముగా భావించే వారు. వారి పాపమును బట్టే ఇశ్రాయేలు స్త్రీలు “పిల్లలను” కనకుండా దేవుని చేత శాపగ్రస్తులయ్యారు. వారు “జన్మ నివ్వలేరు,” “గర్భమును ధరించలేరు.” ఒకవేళ వారికి దయ కలిగి, వారు పెంచబడినా, వారు కత్తి చేత హతము చేయబడుదరు. ఇవన్నియూ వారు పాపం చేయుటవలన దేవుడు వారిని “విడిచిపోవుట” వలన కలిగిన దుష్ఫలితాలు (9:12).

> [13]లోయలో స్థాపింపబడిన తూరువంటి స్థానముగా నుండుటకై నేను ఎఫ్రాయిమును ఏర్పర్చుకొంటిని; అయితే నరహంతకులకప్పగించుటకై అది దాని పిల్లలను బయటికి తెచ్చును. [14]యెహోవా, వారికి ప్రతికారము చేయుము; వారికి నీవేమి ప్రతికారము చేయుదువు? వారి స్త్రీలను గొడ్రాండ్రుగాను ఎండు రొమ్ములు గలవారిగాను చేయుము.

ఇశ్రాయేలు సంతులేకుండగా ఉంటుందన్న విషయాన్నే కొనసాగిస్తూ అప్పటికాలంలో ఎంతో ధనిక సమృద్ధికర పట్టణాల్లో ఒకటిగా ఉండే “తూరు” వలె “ఎఫ్రాయిము” సమృద్ధితో సుఖముగా జీవించెదని హోషేయ చెప్తున్నాడు. వారికి ఎంత సమృద్ధి ఉన్నాగాని, ఇశ్రాయేలు సంతానం హతము చేయబడుతుంది (9:13).

దేవుడు ఇశ్రాయేలును శిక్షించిన దానికంటే మరింత శిక్షను నొందలేదన్న భావాన్ని హోషేయ వ్యక్తం చేస్తున్నాడు. ఈ సత్యాన్ని చెప్పేందుకు ప్రవక్త భిన్నమైన వాక్య రూపాన్ని వాడుతున్నాడు: ఇశ్రాయేలు గొడ్రాలైయుండాలన్న ప్రార్థనను అతడు చేస్తున్నాడు. (హోషేయ చెప్తున్న విన్నపాన్ని మరింతగా నొక్కిచెప్పేందుకు హోషేయ ఇలా చెప్పియుండవచ్చు.) ఇశ్రాయేలు తన పిల్లల్ను కోల్పోనందున్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు. దేశంలోని స్త్రీలు గొడ్రాండ్రుగా నుంటారు; లేదా పిల్లలున్న వారు తమ పిల్లలకు సరిపడ పాలను అందించలేరు (9:14).

> [15]వారి చెడుతనమంతయు గిల్గాలులో కనబడుచున్నది; అచ్చటనే నేను వారికి విరోధినైతిని, వారి దుష్టక్రియలను బట్టి వారినికను ప్రేమింపక నా మందిరములోనుండి వారిని వెలివేతును; వారి యధిపతులందరును తిరుగుబాటు చేయువారు.

యెరూషలేమునకు, పూర్వాత్తరాన ఉన్న యొర్దాను లోయలో గిల్గాలు వద్ద, ఇశ్రాయేలు ఎన్నో మార్లు దేవుని ఆశీర్వాదాన్ని పొందింది.[14] అయితే ఇది విగ్రహారాధనకు కేంద్రం అయింది (చూడండి ఆమోసు 4:4).[15] ఇశ్రాయేలు పాపం యొక్క దుష్పరిణామం ఏమంటే, దేవుడు వారికి "విరోధియగుట" ఆయన "వారినికను ప్రేమింపను" అని అన్నాడు. హోషేయ గ్రంథంలో చెప్పబడిన "ప్రేమకథ" ఇశ్రాయేలు నాశనముతో ముగుస్తుంది. దేవుడు తన ప్రజలను ద్వేషిస్తున్నప్పుడు అది ఎవరి తప్పు? అది వారి స్వయంకృతాపరాధమే! "వారి దుష్టక్రియలను బట్టి వారిని వెలివేతును" అని ఆయన అంటున్నారు. ఆయన వారిని తన "మందిరములోనుండి వెళ్ళగొట్టడం" లేదా చెరలోనికి పంపివేయడం ద్వారా వారి పట్ల విరోధమును, ద్వేషాన్ని తెలియజేస్తున్నాడు. ఇశ్రాయేలు మరియు దేవునికిని, మధ్య నున్న నిబంధనా సంబంధం శూన్యమైపోయింది. ఇశ్రాయేలు ఇకమీదట ఆయన ప్రజలు కారు.[16] దేశం యొక్క పాపపు దుస్థితికి కారణం దాని "అధిపతులే" దేవుని చిత్తాన్ని జరిగించని "తిరుగుబాటుదారలు" వారు.

> [16]ఎఫ్రాయిము మొత్తబడెను, వారి వేరు ఎండిపోయెను, వారు ఫలమియ్యరు. వారు పిల్లలు కనినను వారి గర్భనిధిలో నుండి వచ్చు సొత్తును నేను నాశనము చేసెదను.

ఫలభరిత ద్రాక్షవల్లి అయిన ఇశ్రాయేలు "మొత్తబడింది" – బహుశా ఇది వ్యాధి లేదా నీరు లేకపోవడం లేదా తోట మాలి సరిగా పోషించకపోవడం కావచ్చు. దాని ఫలితంగా దాని "వేరు ఎండిపోయింది" గనుకవారు "ఫలించలేకపోయారు" (9:16). ఫలములు లేకపోవడం అనేది సాధారణంగా వ్యవసాయోత్పత్తులను తగ్గిస్తుంది. ఇక్కడ కూడా ఇది జన సంఖ్యను తగ్గించి వేస్తుందని హోషేయ సూచిస్తున్నాడు. ప్రజలు "ఫలమియ్యరు" అనగా, వారికి పిల్లలు కలుగరు. యుద్ధ సమయంలో – వారి "గర్భనిధి అయిన వారి సొత్తు" వారి పిల్లలు నాశనమవుతారు.

## విడిచిపెట్ట బడడంలో నున్న విషాదం (9:17)

> [17]వారు నా దేవుని మాటల నాలకించలేదు గనుక ఆయన వారిని విసర్జించెను. వారు దేశము విడచి అన్యజనులలో తిరుగుదురు.

ఇశ్రాయేలు పాపమునకు దేవుని విద్వేషం రగిలి ఆయనిచ్చిన చివరి శిక్ష వారిని "విసర్జించడం"; వారు అన్యజనుల చెరలోనుండడం (9:17). ఎందుకు? "ఎందుకంటే వారు దేవుని మాటలు" అంగీకరించలేదు! ఇశ్రాయేలు యొక్క ఆత్మీయ వైఫల్యం ఏమంటే, వారు దేవుని ధర్మశాస్త్రము మరియు ఆయన ప్రవక్తల ద్వారా పలికిన మాటలు వినకపోవడమే!

## అన్వయింపు
## హోషేయ 9

### ఎప్పుడు సంతోషించకూడదు (9:1)

క్రొత్త నిబంధనలో "ప్రభువు నందు ఎల్లప్పుడు ఆనందించండి" అని క్రైస్తవులు బోధింపబడ్డారు (ఫిలిప్పీయులకు 4:4). అయితే పాత నిబంధనలో "సంతోషించవద్దు" అని దేవుడు చెప్పడం కొంచెం ఆశ్చర్యకరంగానే ఉంటుంది (హోషేయ 9:1).

అయితే, ఆ వచనం మొత్తాన్ని మనం చదివితే దేవుని ప్రజలు ఎందుకు, ఎప్పుడు ఎలా ఆనందించకూడదు అన్నది తెలుస్తుంది. "ఇశ్రాయేలు అన్యజనులు సంతోషించునట్లు నీవు సంభ్రమపడి సంతోషింపవద్దు!" "అన్యజనులు" పాపులైన, దేవున్ని ఎరుగని అన్యజనులు తమ దేవతలకు బలులు ఇస్తూ, విందారగిస్తూ, వ్యభిచరిస్తూ సంతోషిస్తారు; కానీ ఇశ్రాయేలు అటువంటి వాటిల్లో పాలొందకూడదు.

అలాగే, ఈనాడు కూడా దేవున్ని, ఆయన వాక్యాన్ని గౌరవించని "అన్యజనుల" వలె క్రైస్తవులు సంతోషింపకూడని సందర్భాలు కొన్ని ఉన్నాయి. లోకంలోని వారందరూ అసభ్య జోకులు, ద్వందార్థాలు, అశ్లీల టి.వి. కార్యక్రమాలు, బూతు చిత్రాలు, సినిమాలు క్రూర సాహిత్యం, అసాంఘీక, వేర కార్యకలాపాలను వాటిని చేసే లోకానుసార హీరోలు విషయంలో సంతోషపడుతుండగా క్రైస్తవులు అటువంటి వాటిలో సంతోషపడకూడదు. మనం కూడ "ఎల్లప్పుడు సంతోషించాలి," అయితే పాపం ఘనత నొందతున్నప్పుడు అందరూ దానికి సాగిలపడుతున్నప్పుడు మాత్రం కాదు!

క్రైస్తవులమైన మనకు దేవుడిచ్చే సందేశం హోషేయ ఇస్తున్న సందేశమే "అన్యజనులు సంతోషించునట్లు నీవు సంభ్రమపడి సంతోషింపవద్దు." పౌలు ఇలా వ్రాస్తున్నాడు: "[ప్రేమ] దుర్నీతి విషయమై సంతోషపడక సత్యము నందు సంతోషించును" (1 కొరింథీయులకు 13:6).

### "ప్రవక్త అవివేకి" (9:7)

"ప్రవక్త అవివేకి" అన్న మాట దేవుని ప్రవక్తలైన హోషేయ, ఆమోసు వంటి వారిని గూర్చి ఇశ్రాయేలు అన్నట్లయితే, దేవుని ప్రవక్తల పట్ల ఇశ్రాయేలు ప్రజలు ప్రతిస్పందన కూడా ఏ మాత్రం మారలేదు. పాత నిబంధన ప్రవక్తల సందేశము తరచుగా వ్యతిరేకించబడేది. ప్రవక్తలు మాట ద్వారాను, భౌతికంగానూ దాడులకు గురయ్యేవారు. క్రొత్త నిబంధనలోనూ తన శిష్యులు హింసకు గురవుతారని యేసు హెచ్చరించారు. వారు గురయ్యారు కూడాను. వారు కొట్టబడ్డారు, ఖైదు చేయబడ్డారు, దాదాపు అపొస్తలులందరూ హతసాక్షులైనారు. కాబట్టి ఈనాడు దేవుని వాక్యాన్ని బోధిస్తున్న వారెవ్వరూ సుఖవంత జీవితాన్ని ఆశించకూడదు. మనం

దేవుని వాక్యాన్ని బోధిస్తున్నప్పుడు దాన్ని వింటున్న వారు "ప్రవక్త [బోధకుడు] అవివేకి" అని చెప్పవచ్చు.

ఈనాడు మనం దేవుని వాక్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు మనం మాట్లాతున్నప్పుడు సత్యమేనని మనం ద్వేషంతో అవివేకంగా ప్రవర్తింపకుండా, మన ప్రవర్తనా ఫలమును గురించి యోచించాలి.

అయితే, క్రీస్తుని పరిశుద్ధ సువార్తను ప్రకటిస్తుండగా అవివేకి అని పిలువబడేందుకు ప్రతి క్రైస్తవుడు ఆనందించాలి "సిలవను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1 కొరింథీయులకు 1:18; చూడండి 1:25).

## ప్రశస్తమైన పిల్లలు (9:16)

ఇశ్రాయేలు చేసిన పాపమునకు తగిన శిక్షలో హోషేయ 9 చెప్తున్న మరి ప్రధాన శిక్ష వారి పిల్లలు నాశనం కావడమే. దాదాపుగా ఎక్కువమంది గర్భం దాల్చరు; దాల్చినా, వారు దాన్ని పోగొట్టుకుంటారు; ఒకవేళ పిల్లలను కనినా వారు హతము చేయబడతారు. దీని ఫలితం అబ్రహామునకు ఇయ్యబడిన వాగ్దానమునకు విరుద్ధమైనది; అబ్రహాము సంతానం నాశనం కానున్నది; అది ఇకమీదటి ఆకాశ నక్షత్రాలు, ఇసుకరేణువుల వలె ఉండదు (ఆదికాండము 13:16; 15:5; 22:17). ఇశ్రాయేలు సమస్య 9:16లో స్పష్టం చేయబడింది. "ఎఫ్రాయిము మొత్తబడెను, వారి వేరు ఎండిపోయెను, వారు ఫలమియ్యరు. వారు పిల్లలు కనినను వారి గర్భనిధిలో నుండి వచ్చు సొత్తును నేను నాశనము చేసెదను."

పిల్లలు "ప్రశస్తమైన" వారుగా చెప్పబడతారు. హోషేయ సందేశమును చదివిన, వినిన వారందరూ దీన్నే అంగీకరిస్తారని దేవునికి తెలుసు. నిజంగానే పిల్లలు "ప్రశస్తమైనవారు" ఇశ్రాయేలు మీదకు రానున్న దోష శిక్ష ఎంతో భయంకరమైనది – పిల్లలు కలుగకపోవడం, గర్భం పోవడం, పుట్టిన పిల్లలు వధింపబడడం.

పిల్లలందరూ – పుట్టని వారు, వైకల్యం గలవారు, విడిచిపెట్టబడిన వారందరూ ప్రశస్తమైన వారే. పిల్లలు దేవుని దృష్టిలో ఎంతో విలువైన వారని మన సంఘం వారికి తెలియజెప్పాలి. మన ప్రశస్తమైన పిల్లలను కాపాడే చట్టాలు చేసే వాతావరణం కోసం కూడా మనం కృషి చేయాలి. ఒక సమాజం యొక్క విలువను మనం లెక్కించాలంటే, అందులోని సభ్యులు, చివరకు పిల్లలు కూడా అందులో ఎలా వ్యవహరించబడుతున్నారో చూడాలి.

## ఇశ్రాయేలు నుండి దేవుని ప్రేమను వెనుదీయ బడడం

ప్రసంగం నిమిత్తమైతే 9వ అధ్యాయాన్ని ఇలా విభజింపవచ్చు:

I. కారణం: వేరో చోట నుంచిన విశ్వాసం (9:1–5)
II. కారణం: తప్పుడు విలువ (9:6, 7)
III. కారణం: తప్పుడు దిశలోనున్న ఆశ (9:8–10)
IV. ప్రతిఫలం: నాశనం మరియు దురదృష్టము (9:11–14)
V. కారణం ప్రతిఫలముల సారంశం (9:15–17)

ప్రత్యేకంగా చూస్తే ఇశ్రాయేలు పాపములు 9:1–10లో కనబడుతుండగా పాపపు ప్రతిఫలం 9:11–17లో కనబడుతుంది.

సూచనలు

[1]Leon J. Wood ఇలా వ్రాస్తున్నాడు – "ఇక్కడ ఎందుకు కళ్లముల వచ్చిందంటే కళ్లములు వ్యభిచార స్థానములను సూచిస్తున్నాయి. కనానీయులు తమ సంతానం నిమిత్తం కళ్లములు ద్రాక్షతొట్ల స్థలములు ఎంచుకునేవారు" (Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985], 204). [2]వారి అర్పణలు ఎందుకు దేవున్ని సంతోషపర్చవో వాక్యం చెప్పడం లేదు. బహుశా అవి దేవుని ధర్మశాస్త్ర ప్రకారముగా ఉండి ఉండకపోయుండవచ్చు. అవి సరైన స్థలంలో సరియైన అర్పణలుగా ఉండియుండక పోవచ్చు. మరో సాధ్యత ఏంటంటే, అవి దురుద్దేశముతో అర్పింపబడియుండవచ్చు. [3]David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary,* The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989), 158. [4]Homer Hailey, *A Commentary on the Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 165. [5]"ప్రలాపము చేయువారి ఆహారం" అనేది పరిశుద్ధత, మరియు అపవిత్రతను గురించిన ధర్మశాస్త్ర విధులను గుర్తు చేస్తుంది. ... ప్రలాపము చేయువాని గుడారములో నుండు ప్రతిదీ అపవిత్రము (సంఖ్యాకాండము 19:11, 14–16)" (Allen R. Guenther, *Hosea, Amos*, Believers Church Bible Commentary [Scottdale, Pa.: Herald Press, 1998], 159). [6]Paul T. Butler దీన్ని వేరే విధంగా వ్యాఖ్యానిస్తున్నాడు, "... వారి కోత యొక్క ప్రథమ ఫలమును [వారి జీవితాలకు ఆధారం అయిన ఆహారం] వారు పరిశుద్ధ పరచనందున అవి అపవిత్రంగా ఉంది." అందుకని, వారి "ఆహారం" వారిని అపవిత్ర పరుస్తుంది. (Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea*, Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 526.) [7]"వారు చేసిన పాపం ఎంత అపవిత్రంగా ఉందంటే, ఏ ఇశ్రాయేలీయుడు పరిశుద్ధ దేశమునకు, ఇక్కడ చెప్పబడిన ప్రకారం, యెహోవా *మందిరమునకు* అనగా యెహోవా దేశమునకు (వచనము 3) మరియు ఇశ్రాయేలీయుల స్వదేశమునకు (*cf.* 8:1; 9:15) తిరిగి రాలేదు" (Hubbard, 158). [8]Wood ఇలా చెప్తున్నాడు, "ఇశ్రాయేలు ఎంతగా పాపంలో మునిగి పోయిందంటే, వారిని హెచ్చరించిన ప్రవక్త అవివేకి అని చెప్తున్నారు" (Wood, 204). [9]James Burton Coffman, *Commentary on the Minor Prophets*, vol. 2, *Hosea, Obadiah, and Micah*, rev. ed. (Austin, Tex.: Firm Foundation Publishing House, 1986), 159-160. ఒకరు ఇలా వ్యాఖ్యానిస్తున్నారు, "విలాపవాక్యములు 2:14, యెహెజ్కేలు 13:3; మీకా 3:11; జెఫన్యా 3:4 ప్రకారం దేశం క్షేమంగా ఉంటుందని అబద్ధ ప్రవక్త చెప్పాడని ఈ ప్రవక్త మరియు ఆత్మసంబంధియైనవాడు అనుకున్నాడు. చెర ప్రజల మీదకు వచ్చినప్పుడు వారి ప్రవక్తలు అవివేకులు అని వారనుకున్నారు" (E. M. Zerr, *Bible Commentary*, vol. 4, *Jeremiah-Malachi* [Marion, Ind.: Cogdill Foundation Publications, 1955], 288). ఇది తప్పు అని Wood చెప్తున్నాడు. ఎందుకంటే, నిజమైన ప్రవక్త, దర్శనములు చూచువాడు అని తరువాతి వచనం చెప్తుంది. (Wood, 205.) [10]"కావలివాడు" మరియు "ప్రవక్త" అను మాటలు ఈ వచనంలో వరుసగా ఉపయోగించబడ్డాయి. ఇతర పాత నిబంధన వచనములలో ప్రవక్త "కావలివాడు" అని పిలువబడేవాడు. (చూడండి యెహెజ్కేలు 3:17; 33:2–7.)

[11]ఈ విషయాన్ని గమనంలో ఉంచుకుని ఇశ్రాయేలు ఎంతో ఎత్తునుండి పతనం అయి ఎలా మునిగిపోయిందో ప్రవక్త చెప్తున్నాడు. (ఇదే విషయం 9:9, 10 లోను కనపడుతుంది.) ఇది ఎఫ్రాయిము లేదా ఇశ్రాయేలు ఎన్నడూ దేవుని ప్రవక్తగా నుండలేదన్న విషయాన్ని త్రోసిపుచ్చుతుంది. మొదటినుండి ఉత్తర రాజ్యం తిరుగుబాటు రాజ్యమే. ఇందుకు సమాధానంగా హోషేయ అతిశయోక్తిగా చెప్తున్నాడని ఇశ్రాయేలు దేవుని కృపనుండ పడిపోయిందని లేదా హోషేయ దృష్టిలో ఇశ్రాయేలీయులందరూ ఉన్నారని ఒకరు అనవచ్చు. [12]ఈ పరిశీలన Coffman, 160లో ఇయ్యబడింది. [13]"వారు సిగ్గుమాలిన తనమునకు అప్పగించుకొనిరి" అని చెప్పడం వారు అన్యదేవతలకు అప్పగించుకోవడం అన్న అర్థాన్నిస్తుంది. [14]Hailey, 167. ఈ ఉదహారణలు గిల్గాలులో దేవుడు ఇశ్రాయేలును ఆశీర్వదించిన విషయాన్ని చెప్తున్నాయని హైలీ ఇస్తున్నాడు: యెహోషువా 4:19, 20; 5:9; 1 సమూయేలు 11:14, 15; మీకా 6:5. [15]ఇశ్రాయేలునకు "విరోధియవుతానని" దేవుడు చెప్పడం ప్రజలు గిల్గాలులో విగ్రహారాధన జరగించడమునకు సంబంధించి యుంది. గిల్గాలుకు సంబంధించి మరో వాక్యం ఇది, "అక్కడ ఉండి సౌలు రాజ్యం ఆరంభమైంది (1 సమూయేల 11:14–15)" (Gene M. Tucker, "Hosea," in *Harper's Bible Commentary*, ed. James L. Mays [San Francisco: Harper & Row, 1988], 713). [16]ఈ వాక్యం దేవుడు తన ప్రజలను ద్వేషించడం లేదా "ఇక మీదట" ప్రేమించక పోవడం అన్న విషయాన్ని చెప్తున్నా ఇశ్రాయేలు పట్ల దేవుని వైఖరి ఏమీ మారలేదు. ఇశ్రాయేలు పాపం కారణంగా, దేవుడు ఇశ్రాయేలును ఆశీర్వాదించాలని అనుకున్నంతగా ఆశీర్వదించలేదు. ఆయన ద్వేషం, విరోధం, ఆయన కార్యములు, భావములకు పూర్తిగా సంబంధించి లేదు. ఇది ఆశీర్వాదల స్థానంలో శిక్ష ఉంటుంది అంతే.